కరవు బృందం జిల్లాలో

# పరిస్థితుల గురించి నిశితంగా పరిశీలించాలి

**రైతులకు జిల్లాలో జరిగిన పంట నష్టం గురించి అధికారులు స్పష్టంగా తెలియజేయాలి**

**కరవు బృందం పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**వేరుశనగ, కంది పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయాలు వదిలి రైతుల పాలాల్లో చూడాలన్న సునీత**



18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 07 జనవరి 2025 | పేజీలు 12

సైబర్ వలలో

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి




చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

**వరుస సంఘటనలతో బెంబేలెత్తుతున్న రోగులు**

**గైనిక్ విభాగంలో రోజువారి తంతుగా వ్యవహారం**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న వైనంపై అనేక అనుమానాలు**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సైబర్ నేరగాళ్లు మాటు వేశారని అనుమానాలు పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి. గత వారం రోజుల క్రితం గైనిక్ వార్డులో ఇద్దరూ లబ్ధిదారుల నుంచి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 12000 జమ అవుతాయని చెప్పి 7799220080 అనే నంబర్తో ఒకరితో 2750, మరొకరితో 2000 రూపాయలను జమా చేయించుకున్న వ్యక్తి తన విధానాన్ని మాత్రం ఏ మాత్రం మార్చుకోలేదు. ఈసారి ఏకంగా ప్రభుత్వ ఉద్యోగి కి మోసం చేశాడు.**



బాధితుడు షాకీర్ ఖాన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

హిందూపురంకు చెందిన పరిగి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు న్న షాకీర్ ఖాన్ భార్య ఖాన్ సా ఖానంకు గత నెల 21వ తేదీన ప్రసవం అయ్యింది. ఆమె చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చేర్చి వైద్య సేవలను అందిస్తు న్నారు. అయితే ఈ నేపథ్యంలో సోమ వారం ఉదయం షాకీర్ ఖాన్ ఫోన్ కు 7799220080 నంబర్ నుంచి ఫోన్ చేసి ఖాన్ సా ఖాణం ఈమెకు ప్రసవం అయ్యిందని

జిల్లా బీసీ, ఈబీసీ కార్పొరేషన్లకు

# సబ్సిడీ రుణాల కేటాయింపు

**ధరఖాస్తు చేసుకోవడానికి లబ్దిదారులు సర్టిఫికెట్లన్ని సిద్ధం చేసుకోవాలి : బీసీ కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆరేళ్ల తరువాత బీసీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి సబ్సిడి రుణాలను ప్రభుత్వం మంజూరు చేసింది. గత ఐదేళ్లలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి రుణాలు మంజూరు చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే బీసీలకు,ఈబీసీలకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టింది. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఎండి 2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీ, ఈబీసీలకు అనంతపురము జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను అనంతపురము జిల్లా కలెక్టర్ మండలాలు, మున్సిపాలిటిలకు యూనిట్లు, బ్యాంకులు, బ్రాంచులుగా ఆమోదించారు. వివిధ కార్పొరేషన్లకు స్వయం ఉపాధి కింద రూ. 5 లక్షల వరకు ప్రభుత్వం మంజూరు చేయనుంది. ఇందులో ఎంపికైన లబ్ధిదారుడికి ప్రభుత్వం 50శాతం సబ్సిడి ఇస్తే, మిగిలిన 50శాతం బ్యాంకులు ఇస్తాయి. అనంతపురము జిల్లా బీసీ కార్పొరేషన్కు స్వయం ఉపాధి యూనిట్లు 1728,ఈబీసీ కార్పొరేషన్కు 102 యూనిట్లు, కమ్మ కార్పొరేషన్కు 58 యూనిట్లు, రెడ్డి కార్పొరేషన్కు 29 యూనిట్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్కు 21 యూనిట్లు, బ్రహ్మిణ్ కార్పొరేషన్ 14 యూనిట్లు, క్షత్రియ కార్పొరేషన్కు 01 యూనిట్లు చొప్పున

మిగతా 2లో



దున్నపోతు కోసం

# రెండు గ్రామాల మధ్య రగడ

**జిల్లా కేంద్రానికి చేరిన పంచాయితీ**

**జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట మహిళల నిరసన**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఓ దున్నపోతు రెండు గ్రామాల మధ్య వైరాన్ని తీసుకొచ్చింది. కూడేరు మండలం ముద్దలాపురం గ్రామస్థులు మూడేళ్ల క్రితం ముత్యాలమ్మ దేవతకు దున్నపోతును వదిలారు. అది ఊళ్లలో తిరుగుతూ.. కదరకుంట గ్రామానికి చేరింది. ఈ దున్నపోతు మాదేనంటూ అటు కదరకుంట గ్రామస్థులు బంధించారు. విషయం తెలుసుకున్న ముద్దలాపురం గ్రామస్థులు కదరకుంట చేరుకుని దున్నపోతును

మిగతా 02

అర్జీలన్నీ ఎప్పటికప్పుడు

# పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**రాబోయే రోజులలో ఎక్కువ సమస్యలున్న మండల కేంద్రాలలో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు**

**శింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించి స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయ ణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల,

02



# జేసీ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**క్రీడలకు జెసి ఫ్యామిలీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది..!**

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** జెసి క్రికెట్ టోర్నమెంట్ను తాడిపత్రి ఎమ్మెల్యే జెసి ఎస్మిత్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో క్రీడలకు గండిపడిందనీ, క్రీడాకారులకు పోటీలను నిర్వహించాలన్న తమ కుటుంబాన్ని ఇంటి నుండి బయటికి రానివ్వలేదని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. క్రికెట్ క్రీడాకారులను ఉత్తేజపరిచేలా బ్యాటింగ్ చేశారు. ఈ క్రికెట్ పోటీలు 6 వ తేదీ నుండి ప్రారంభమై 15 వ తేదీ అనగా సంక్రాంతి

మిగతా 04

## సైబర్ వలలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

మొదటి పేజీ తరువాయి

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10000 జమ అవుతాయని మాయమాటలు చెప్పాడు. ఏకంగా లబ్ధిదారు పేరుతో ఆమెకు సంబంధించిన వారి ఫోన్ నెంబర్ తో ఫోన్ చేయడంతో వారు తొలుత పూర్తిగా నమ్మారు. ఈ అంశానికి సంబంధించి తొలుత 275 రూపాయలను అందించాలని, నగదును సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చలానా తీయాల్సి ఉంటుందని చెప్పాడు. దీనికి అదనంగా మరో 1000 వేయాలని దీనిని కలిపి మీకు మీ ఖాతా నెంబర్కు 11000 రూపాయలను వేస్తారని చెప్పాడు.

అత్యంత చాకచక్యంగా మాట్లాడిన తర్వాత బాధితులు ఆ నగదును 7799220080 నంబర్ కు వేశారు. వేసిన తర్వాత మీ అమౌంట్ మొత్తం ప్రాసెస్ లో ఉందని మరో 1275 నగదును మరల వేయాలని చెప్పాడు. దీంతో బాధితుడికి అనుమానం రావడంతో సంబంధిత ఆరోగ్యశ్రీ వార్డుకు వెళ్లి సంప్రదించారు. అయితే తామెవ్వరు కనీసం ఒక్క రూపాయి కూడా వేయించుకోమని వారు చెప్పడంతో అతను సంబంధిత అధికారులను సంప్రదించాడు. ఇలాంటి మోసాలు తరచూ జరుగుతున్నా అధికారులలో మాత్రం ఎలాంటి చలనం లేకపోవడంతో సైబర్ నేరగాళ్ల వ్యవహారం రోజు రోజుకు మితిమీరి పోతోంది.

### ఆరోగ్యశ్రీకి ఎలాంటి సంబంధం లేదు

ఈ మొత్తం వ్యవహారంలో గతంలో కూడా ఆరోగ్యశ్రీ పేరు చెప్పి ఇద్దరు లబ్ధిదారుల నుంచి నగదును వసూలు చేసిన వైనం చోటు చేసుకుందని అయితే ఆరోగ్యశ్రీ విభాగానికి సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 10 నుంచి 15 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తాము ఎలాంటి నగదును వసూలు చేయకుండా కేవలం లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ వార్డుకు సంబంధించిన వ్యవహారం ఉంటేనే వారిని సంప్రదిస్తామని ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదని వారు తెలియజేశారు.

### డేటా లీక్ కారకులు ఎవరు ?

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనిక్ విభాగంలో వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్న తమ తప్పిదాలను సరిదిద్దుకునే ప్రయత్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని విభాగం వ్యవహరించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీని వెనుక పెద్ద స్కాం కొనసాగుతోందని అనుమానిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగానికి సంబంధించి పూర్తి డేటాను బయటికి ఎవరు లీక్ చేసి ఇలా తప్పిదాలకు పాల్పడి భారీ ఎత్తున నగదును స్వాహా చేస్తున్న వారి వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరో కనుక్కోవాలని కోరుతున్నారు. వీరి వెనుక ఆసుపత్రిలోని విభాగాలకు సంబంధించిన వారే ప్రధాన సూత్రధారులుగా ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### తప్పును సరిదిద్దుకోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అనేక అంశాలను నేటి దినపత్రిక సూర్య రోజువారీ కథనాలుగా ప్రచురిస్తున్న ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులు తమ నిర్లక్ష్య ధోరణితో ప్రజారోగ్యాన్ని బ్రష్టు పట్టించడమే కాకుండా కనీసం తమ బాధ్యతగా కూడా వ్యవహరించడం లేదు. ఈ సైబర్ నేరగాళ్లకు వారికి సంబంధాలు ఉన్నాయా అన్నట్లుగా వారి వ్యవహార శైలి ఉంది. దీంతో కేవలం వారు ఫిర్యాదు చేసే తమ చేతులను దులుపుకున్నారు. అడిగే వారు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతున్న కనీసం నిమ్మకు నీరెత్త నట్లు వ్యవహరిస్తున్న అధికార నిర్లక్ష్య ధోరణి పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం డడంతో వారి కదలికలపై కూడా అనుమానం వ్యక్తం అవుతుంది.

## కరవు బృందం జిల్లాలో పరిస్థితుల గురించి నిశితంగా పరిశీలించాలి

**రామగిరి మేజర్ న్యూస్ :** మంగళవారం నుంచి శ్రీ సత్య సాయి జిల్లాలో కరవు బృందం ప్రకటించనున్న నేపథ్యంలో రైతులు జిల్లాలో వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. కనగానపల్లి మండలం, ముత్తవకుంట్ల పంచాయతీ తల్లిమడుగుల గ్రామ సమీపంలో హంద్రీ – నీవా సాగునీటి ప్రధాన కాలువ పరిధిలో వందల ఎకరాలలో సాగుచేసిన వేరుశెనగ పంటను ఆమె పరిశీలించారు. రైతులు రామాంజనేయులు, తోగుంట సుబ్బయ్య, హరిజన సూర్యనారాయణ, నేసే సరస్వతి అనే రైతుల పొలాలలో వేరుశెనగ పంటను పరిశీలించి పంటల వ్యాధుల విషయం గురించి ఆరా తీశారు. పంట పైకి బాగా పచ్చగా కనిపించినప్పటికీ లోపల వేరుశెనగ కాయలు లేకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకు ఎలాంటి పరిస్థితి ఉందన్నది వ్యవసాయ శాఖ అధికారులనడిగి పరిటాల సునీత ఆరా తీశారు. చలి ప్రభావం ఎక్కువగా ఉండటం నేపథ్యంలో... పంటలపై తీవ్ర ప్రభావం పడుతోందని అభిప్రాయపడ్డారు. మరోవైపు కంది పంటకు మచ్చ తెగుళ్లు వ్యాపించి దిగుబడిపై ప్రభావం చూపుతోందని రైతులు అన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి పంటలు సాగు చేస్తున్నారని.. ఇలాంటి సమయంలో.. దిగుబడి లేకపోవడం.. అలాగే తెగుళ్ల వ్యాపించి రైతులు నష్టపోకూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతమున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కార్యాలయాలు వదిలి పంట పొలాలను పరిశీలించాలని.. అక్కడి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. వేరుశనగ పంట పైకి పచ్చగా ఉన్నప్పటికీ లోపల వేళ్లలో వేరుశెనగ కాయలు ఉత్పత్తి కావడం లేదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు తగిన సూచనలు చేయలేదన్నారు. చలికాలంలో పంటలకు తగిన మందులు పిచికారి చేసినప్పటికీ మంచు ప్రభావం కారణంగా అది పనిచేయకపోవచ్చని.. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. రైతులు ఎక్కడ నష్టపోవడానికి వీలులేదని వారు ఇప్పటికే అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు. మరోవైపు ఈ ఏడాది కరవు పరిస్థితుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని.. ప్రస్తుతం కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలో జరిగిన నష్టం గురించి కేంద్ర బృందానికి సరిగా వివరాలను అందించాలని ఇటు అధికారులకు రైతులకు సూచించారు. జిల్లాలో నష్టపోయిన ప్రతి ఎకరానికి తగిన పరిహారం అందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. రైతులు అధికారులు అందుకు సంబంధించిన సరైన నివేదికను కేంద్ర కరువు బృందం ముందు ఉంచాలన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక తాండ గ్రామం చెందిన ఎన్. పాండు నాయక్ (58) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పాండు నాయక్ మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం తాగి సంసారం పట్టించుకోకుండా ఉండడంతో ఈ విషయంపై కుటుంబ సభ్యులు పాండు నాయక్ నుమందలించడంతో 4వ తేదీ మద్యం మత్తులో మొక్కజొన్న గడ్డికి కొట్టే పురుగుల మందును తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంత పురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## కుబేర హిల్స్ చోరీ కేసులో మరో నిందితుడు అరెస్ట్

**గోరంట్ల, మేజర్ న్యూస :** గోరంట్ల మండలంలోని కుబేర హిల్స్ లో 8-8-2024 వ తేదీన కియా కార్ తో పాటు బ్యాటరీ టీవీ తదితర వస్తువులను చోరీచేసిన కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు. చోరీ జరిగిన తర్వాత మేనేజర్ ఫిర్యాదు మేరకు అప్పట్లో రమేష్ అని నిందితుడిని అరెస్ట్ చేసి కారును బ్యాటరీ టీవీలను రికవరీ చేయడం జరిగిందన్నారు. అయితే సోమవారం మండలంలోని బూదిలి క్రాస్ లో ఉన్న మరో నిందితుడు వడ్డే వినోద్ కుమార్ రామనపల్లి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు మీడియాకు తెలిపారు.

# అనంతలో దారుణం

### వృద్ధురాలు దారుణ హత్య



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని టీచర్స్ కాలనీలో సోమవారం సాయంత్రం దారుణ ఘటన చోటుచేసుకుంది. టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న పామల్ల సావిత్రి (70) అనే వృద్ధురాలిని అత్యంత కిరాతకంగా హతమార్చిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. టీచర్స్ కాలనీకి చెందిన సావిత్రి స్థానికంగా ఒంటరిగా ఉంటుంది. ఆమె కుమారుడు ఒకరు అమెరికాలో ఉండగా, మరొక రు నగరంలోని కొవ్వూరు నగర్ లో ఉంటున్నారు. అయితే మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆమె కుమారుడు విజయ్ కుమార్ ఆమెకు భోజనానికి సంబంధించిన క్యారియర్ ను అందించాడు. అతను వెళ్ళిపోయాడు. ఐదు గంటల సమయంలో ఆమె ఇంటిలో పనిచేసే పనిమనిషి రమణమ్మ ఇంటి తలుపు తట్టగా తలుపు ఓపెన్ చేసి ఉంది. దీంతో ఆమె లోపలికి వెళ్లి చూడగా లోపలి రూములో రక్తపు మడుగులో పడి ఉన్న విషయాన్ని గమనించింది. దీంతో ఒక్కసారిగా కేకలు వేసి ఆ ఇంటిలో బాడుగకు ఉన్న పై ఇంటి వారికి విషయాన్ని చేరవేసింది. దీంతో వారు ఆమె పెద్ద కుమారుడు విజయ్ కుమార్ కు సమాచారాన్ని అందించారు. దీంతో పోలీసులకు సమాచారం చేరవేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించారు. గొంతును అత్యంత కిరాతకంగా నరికి హతమార్చినట్లు వారు గుర్తించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటన స్థలాన్ని ఎస్పై రాంప్రసాద్ సిఐ సాయినాథ్ పరిశీలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో ప్రముఖ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి



**అనంతపురము, క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా సేవలో నిమగ్నమైన ప్రముఖ పాత్రికేయులు నందినేని దేవప్రసాద్ సోమవారం శివైక్యం చెందారు. 1995లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ఆయన, 1996 నుండి తేజ టీవీ, జెమినీ విలేకరిగా దాదాపు 20 సంవత్స రాలు పాటు పనిచేశారు. ఆ సంస్థ మూతపడడం తో కొన్ని ఇతర చానల్స్ లో పనిచేశారు. 1983 లో తెలుగు విద్యార్థి విభాగంలో కీలకంగా పనిచేసిన ప్రసాద్, ఆ తర్వాత తెలుగు యువతలో కీలక పదవి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన ఆస్తులను పణంగా పెట్టి విలువైన తన ఆస్తులను పోగొట్టుకున్నారు. ఆయన సమకాలికులు కోట్ల రూపాయలు ఆర్జిస్తే, విలువల కోసం కోట్ల రూపాయలను తృణప్రాయంగా త్యజించారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ లేకపోవడంతో మంగళవారం ఉదయం పాత్రికేయులే అంత్యక్రియలు నిర్వహించను న్నారు. దేవ ప్రసాద్ మృతి పట్ల అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ఆయన మృతికి సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, నవీన్ రెడ్డి, పయ్యావుల ప్రవీణ్, రమేష్ రెడ్డి, దేవిడ్, ఏపి గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు ఈ. గోపాలకృష్ణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

### రేపు వైద్యకళాశాలకు ప్రసాద్ దేహం

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇక్కడి కిమ్స్ సవేర ఆసుపత్రిలో మృతిచెందిన నందినేని దేవప్రసాద్ మృతదేహాన్ని వైద్యవిద్య కాలకు ఇవ్వనున్నారు. ఈమేరకు ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించింది. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రెస్ క్లబ్ నుండి ప్రసాద్ అంతిమయాత్ర యాత్ర మెడికల్ కళాశాలవరకు సాగుతుంద ని ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు ఆజాద్, సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనే యులు, ఆర్ టీవీ చల్లా కే నాయుడు, సుధాకర్, ప్రసాద్ సన్నిహితులు తెలిపారు.

## పింఛన్ల అర్హతపై వైద్య బృందాలు పరిశీలన



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వికలాంగత్వం, దీర్ఘకాలిక వ్యాధులతో పూర్తి మంచానికే పరిమితమైన రోగులకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ.15వేలు ఫించన్ అర్హతలపై వైద్య బృందాలు సోమవారం ప్రత్యేక తనిఖీలు చేపట్టాయి. అనంతపురము రూరల్ మండలంలోనూ అన్ని గ్రామ పంచాయితీల్లో వైద్య బృందాలు ఫించన్ పొందుతున్న వారి ఇళ్ల వద్దకే వెళ్లి రోగులను పరిశీలించారు. అనంతపురము రూరల్ మండలంలో 107 మంది రూ.15,000 ఫించన్ పొందుతున్న సర్టిఫికెట్లను వైద్య బృందం పరిశీలించిందని ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు.

## ఆటో అదుపుతప్పి బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని పాపంపేట పార్కు వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడి జయరాజ్ అనే ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పార్క్ వద్ద ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ను 1033 నేషనల్ హైవే అథారిటీ వారి అంబులెన్స్ ద్వారా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు సోమందేపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పాత హైస్కూల్ కాంపౌండ్ నందు అనంతపురం కేర్ అండ్ క్యూర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో సోమందేపల్లి మండల ప్రజల సహకారంతో నేడు అనగా మంగళవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ఉచిత మెగా వైద్య శిబిరంను నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిర నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమం బిగ్ టీవీ వారు బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించుకోబోతున్నామని వివరించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, అనధికారులు, ప్రజలు, పాత్రికేయులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మామిడిలో సస్యరక్షణ చేపట్టాలి

### పూత దశలో జాగ్రత్తలు పాటించాలి

### ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మామిడిలో పూత, మొగ్గలు ఏర్పడడం డిసెంబర్ మాసంలో గమనిస్తాం, కాబట్టి పూత మొగ్గ రావడానికి 0.52.34 మందును మూడు గ్రాములు, సూపర్ కాన్ఫిడర్ 0.5 ml , ఆగ్రోమిన్ మాక్స్ 3gm, భావిష్టిన్ 1gm చొప్పున లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని ఉద్యాన శాస్త్ర వేత్త యుగంధర్ అన్నారు. మందులు పిచికారి చేసినా పూతలు రాకపోతే డిసెంబర్ 15 తర్వాత డబుల్ వన్ ఎం.ఎల్, విపుల్ 3ఎంఎల్ కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు. లేదంటే 10 లీటర్ల నీటికి ప్లానో ఫిక్స్ 3 ml , సైటు జైన్ 20 ఎంఎల్ కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే బూడిదగులు, తేనె మంచు పురుగు వ్యాపిస్తుంటాయి . రెండింటినీ కంట్రోల్ చేసుకోవడానికి 1.5 గ్రామ్ ఎసిఫేట్ ం 2.5gm మ్యాన్ కు జబ్ /0.4 ml ఇమిడా క్లోప్రిడ్ం1gm కార్బన్ డై జిమ్ లేదా 1ml డైఫ్ న్కోనోజోల్ ఏదైనా ఒకటి లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్నట్లయితే సమర్థవంతంగా నివారించుకోవచ్చు అని తెలిపారు. అనంతరం రాయదుర్గం ఉద్యాన అధికారిణి మౌనిక మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేసే పథకాలలో ప్రస్తుతం ఇప్పుడు ఎస్సీ , ఎస్టీకి సంబంధించిన టార్గెట్స్ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ , ఉద్యాన అధికారిణి మౌనిక, ఆర్ ఎస్ కే సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

### హెచ్.ఎం.పి.వి. వైరస్ పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

### చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** హెచ్.ఎం. పి.వి. (హ్యూమ న్ మెటా న్యూమో వైరస్ )కి సంబంధించి ఎవరు భయపడాల్సిన అవసరము లేదని, కానీ అప్రమత్తంగా ఉండి కొవిడ్ సమయం లో తీసుకొన్న జాగ్రత్త లనే పాటిస్తే ఈ వైరస్ నుండి రక్షణ పొందవచ్చునని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. స్వచ్ఛ రాయదుర్గం స్వస్థ రాయదుర్గం భాగంగా 13వార్డు, 2వ సచివాలయం పరిధిలో ని ప్రజలకు సోమవారం కొత్త వైరస్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎచ్. ఎం. పి. వి వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి దగ్గి నప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా సంక్రమిస్తుందన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి 20 సెకన్లపాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. మాస్కను ధరించాలన్నారు. రద్దీగా వుండే ప్రదేశాల కు దూరంగా వుండటం, చేతులతో తరచు కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, సూచించారు . వైరస్ తీవ్రతకు ఎక్కువగా గురయ్యే చిన్న పిల్లలు, వృద్ధులు ఈ లక్షణాలు గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆస్పత్రులలో తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శాంత కుమారి, లక్ష్మీనరసమ్మ , శానిటేషన్ సెక్రటరీ క్రిష్ణ మూర్తి , హెల్త్ సెక్రటరీ లు విజయ లక్ష్మి, సరళా భాయి, నాగమణి, తులసి, సునీత, ఆశా కార్యకర్తలు మారెక్క, ఉమ, గౌరీ, పద్మ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### కానిస్టేబుల్ దేహదారుఢ్య

# పరీక్షల తేదీల మార్పు



| గతంలో ప్రకటించిన తేదీలు | వాయిదాపడ్డ తేదీలు ( నిర్వహించే) |
|---|---|
| 08.01.2025 | 17.01.2025 |
| 09.01.2025 | 18.01.2025 |
| 10.01.2025 | 20.01.2025 |
| 17.01.2025 (Appeal Date) | 21.01.2025 (Appeal Date) |

శ్రీ P. జగదీష్ IPS.

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పిటిసి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న కానిస్టేబుల్ అర్హత దేహదారుఢ్య పరీక్షల తేదీలను మార్పు చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ వెల్లడించారు. మార్పు చేసి తేదీన సంబంధిత అభ్యర్థులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన తెలియజేశారు. మార్పు చేసిన తేదీలలో అభ్యర్థులు హాజరు కావాలన్నారు. ఎనిమిదవ తేదీ హాజరు కావాల్సిన వారు 17వ తేదీ, 9వ తేదీ వారు 18వ తేదీ, పదవ తేదీ వారు 20వ తేదీ, 17వ తేదీ వారు 21వ తేదీ హాజరుకావాలని తెలిపారు. 16వ తేదీ జరగాల్సిన పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు.

# ఎస్ఎస్ఆర్-2025 ఫైనల్ రోల్ పబ్లికేషన్ విడుదల

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

### జిల్లాలో ఓటర్లు 20,22,229 మంది ఓటర్లు

### పురుష ఓటర్లు 9,99,357 మంది, మహిళా ఓటర్లు 10,22,625 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 247 మంది



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎస్ఎస్ఆర్ -2025 ఫైనల్ రోల్ పబ్లికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ -2025లో భాగంగా జిల్లాలో 20,22,229 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 2,226 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,99,357 మంది, మహిళా ఓటర్లు 10,22,625 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 247 మంది ఉన్నారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తుది ఓటర్ల జాబితా విడుదల చేశామన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు డ్రాఫ్ట్ పబ్లికేషన్లను విడుదల చేసి ప్రదర్శించాలన్నారు. జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,30,549 మంది పురుష ఓటర్లు, 1,33,528 మంది మహిళా ఓటర్లు, 44 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,64,121 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 260 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,10,832 మంది పురుష ఓటర్లు, 1,14,075 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,24,935 మంది ఓటర్లు ఉన్నారన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో 276 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,33,230 మంది పురుష ఓటర్లు, 1,38,158 మంది మహిళా ఓటర్లు, 74 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,71,462 మంది ఓటర్లు ఉన్నారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో 274 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,23,466 మంది పురుష ఓటర్లు, 1,25,558 మంది మహిళా ఓటర్లు, 26 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,49,050 మంది ఓటర్లు ఉన్నారన్నారు. శింగనమల నియోజకవర్గంలో 293 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,23,321 మంది పురుష ఓటర్లు, 1,24,779 మంది మహిళా ఓటర్లు, 29 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,48,129 మంది ఓటర్లు ఉన్నారన్నారు. అనంతపురం నియోజకవర్గంలో 285 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,37,824 మంది పురుష ఓటర్లు, 1,43,741 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,81,593 మంది ఓటర్లు ఉన్నారన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 261 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,14,834 మంది పురుష ఓటర్లు, 1,16,976 మంది మహిళా ఓటర్లు, 7 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,31,817 మంది ఓటర్లు ఉన్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 281 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,25,301 మంది పురుష ఓటర్లు, 1,25,810 మంది మహిళా ఓటర్లు, 11 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,51,122 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఈడిటిలు సుజాత, వరప్రసాద్, సువర్ణ, రామకృష్ణ, నాగేంద్ర, హాబీబా, ఆంజనేయప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో హెచ్ఎంపివి కేసులు లేవు

### వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదు....

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి . దేవి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** చైనాలో గుర్తించిన మరో కొత్త వైరస్ హెచ్ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్) కి సంబంధించిన కేసులు జిల్లాలోను ,రాష్ట్రంలో ఎక్కడా లేవని జిల్లా వైద్య మరియు ఆరోగ్యఅధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా వుంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని ఆమె వివరించారు. పాత్రలపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తరువాత అదే చేతితో నోరు, ముక్కు, కళ్లను తాకటం ద్వారా మన శరీరంలోకి ఈ వైరస్ వ్యాపిస్తుందని నిపుణులు నిర్ధారించినట్లు ఆమె పేర్కొన్నారు. వైరస్ సోకిన తరువాత వ్యాధి లక్షణాలు 3 నుండి 10 రోజులలోగా బయటపడతా యన్నారు. హెచ్ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు వుంటాయన్నారు. దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కన్పిస్తాయని ఆమె తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిలో ఈ వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధిం చడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచిం చారు. 20 సెకన్లపాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కుని చేతిరుమాలుతో అడ్డు పెట్టుకోవా లన్నారు. రద్దీగా వుండే ప్రదేశాలకు దూరంగా వుండటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచుకోకుండా వుండటం వంటి చర్యలతో పాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలని, తగినంత నిద్ర పోవాలని సూచించారు. వైరస్ లక్షణాలు కన్పించిన వారు క్వారంటైన్ లో వుండటం మంచిదని ఆమె తెలిపారు. వైరస్ సోకిన వ్యక్తులు లేదా లక్షణాలు కన్పిస్తున్న వ్యక్తులు ఇతరులతో కరచాలనం చేయరాదని, ఉపయోగించిన టవల్స్, రుమాళ్ల వంటి వాటిని మళ్లీ వాడరాదని, చేతులతో తరచు కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మివేరయాదని సూచించారు.అదే విధంగా వైరస్ లక్షణాలున్న వ్యక్తులకు సమీపంగా ఇతరులు వుండకూడదన్నారు. వైరస్ సోకినట్లు అనుమానం వున్న వారు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, ఎటువంటి సొంత వైద్య చేసుకోకూడదని ఆమె సూచించారు. ఇప్పటి వరకూ హెచ్ఎంపివికి నిర్దిష్టమైన యాంటీ వైరల్ చికిత్స అనేది లేదన్నారు. వ్యాక్సిన్లు కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం నొప్పి నివారణ మందులు, ఆక్సిజన్ తెరపీ వంటివి ఇవ్వటం జరుగుతోందన్నారు. వైరస్ తీవ్రతకు ఎక్కువగా గురయ్యే చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రులలో తగిన చికిత్స అందిస్తారని ఆమె తెలిపారు. ప్రస్తుతం వైరస్ వ్యాప్తి తక్కువ స్థాయిలోనే వుందని,ఇప్పటి వరకు ఏపీలో ఎక్కడా కేసులు నమోదు కాలేదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పు డు సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయని డాక్టర్ ఏ బి దేవి వివరించారు.

# జేసీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

▸▸ మొదటి పేజీ తరువాయి

పండుగ రోజున ముగు స్తాయాన్నారు. ఇందులో 50 టీములు తొమ్మిది రోజుల పాటు క్రికెట్ పోటీలు కొనసాగుతయాన్నారు. తమ కుటుంబం క్రీడాలకు - క్రీడాకారులకు ఎప్పటికీ పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం జూన్ జూలై మాసంలో తొమ్మిది పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్ స్కూల్ కాంపిటిషన్ ఎక్కడ కూడా చూడని విధంగా తయారు చేయబోతున్ననని అస్మిత్ రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. టోర్నమెంట్ తిలకించేందుకు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. జెసి కుటుంబ సభ్యులందరూ క్రీడా మైదానంలో తిలకించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



### బాలికల బంగారు భవిష్యత్తుకు

# పునాది వేయండి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేయండని సిడిపిఓ రాధిక, ఎంపీడీవో అంజనప్ప, ఎంఈఓ గోపాల్ నాయక్ లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని నిర్వహిం చారు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్క రించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని తెలిపారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకో గలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూత నివ్వనున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల సమన్వయంతో కార్యక్రమం పునః ప్రారంభమైందని, 11-18 ఏళ్ల బాలిక లకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబన మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ నాగలక్ష్మి, సచివాలయ మహిళా పోలీసులు, ఏఎన్‌ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఆర్డిఓ



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల తుది జాబితా ప్రచురణను సోమవారం కదిరి ఆర్డీవో వీవీఎస్ శర్మ చేశారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ద్వారా ఈ జాబితాను ఆర్డీవో విడుదల చేయడం జరిగింది. కదిరి నియోజకవర్గంలో పురుష ఓటర్లు 125110, మహిళా ఓటర్లు 129301 ఓటర్లు, ట్రాన్స్ జెండర్ 8 ఓట్లు ఉన్నాయని మొత్తం 2,54,419 ఓటర్లు ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఉపాధి హామీ ఇంచార్జ్ ఏపివోగా రవికుమార్ నియామకం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండల ఉపాధి హామీ ఇంచార్జ్ ఎపిఓగా రవికుమార్ ను నియమించినట్టు ఉత్తర్వులు వెలుబడ్డాయి. ఉపాధి హామీలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారని, అయితే గతంలో ఇక్కడున్న ఏపీవో బదిలీపై వెళ్లడంతో ఇన్చార్జి ఇచ్చినట్టు తెలుస్తుం ది. బాధ్యతలు అందుకున్న రవికుమార్ సోమవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు పనులు బిల్లుల విషయంలో పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

## అరుణాచలంలో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన.



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** తమిళనాడులో ప్రసిద్ధి గాంచిన అరుణా చలేశ్వర ఆలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన పలువురు విద్యార్థుల నృత్య ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ధర్మవరానికి చెందిన బాపు బాలాజీ శిష్య బృందం ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. గోరంట్ల, ధర్మవరం, పుట్టపర్తి, హిందూపురానికి చెందిన 42 మంది విద్యార్థులు దేవాలయ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. ముఖ్యంగా గోరంట్ల, ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మైలారం వేద ప్రజ్ఞ, జయప్రనిత, కొత్త చెరువు శ్రీ చైతన్య విద్యార్థులు గుర్రం పాటి హెమీషా, రీతిమ ధర్మవరానికి చెందిన ఉదయశ్రీ మోక్షిత తో పాటు పలువురు విద్యార్థులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపు బాలాజీ కుమార్తెలు హర్షశ్రీ ,రామలాలిత్యాలు చేసిన నృత్య ప్రదర్శనకు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రంగస్థల సకల వృత్తి కళాకారుల సేవా సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ గురువులైన బాపు బాలాజీ, సతీమణి నీ ఘనంగా సత్కరించారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు ఆలయ నిర్వహకుల చేత శివుని ప్రతిమ గల ఆదిత్య అవార్డులను, ప్రశంసా పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో అరుణాచల ఆలయ సిబ్బంది, అరుణాచలేశ్వర దర్శనానికి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డా. పతికి రమేష్ నారాయణకు శరత్ సాహితీ కళాస్రవంతి రజతోత్సవ విశిష్ట సాహితీ పురస్కారం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** నగరానికి చెందిన ప్రముఖ రచయిత, అనువాదకులు, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణకు కరీంనగర్ లోని శరత్ సాహితీ స్రవంతి రజతోత్సవ విశిష్ట పురస్కారం లభించింది. డాక్టర్ పతికి రమేష్ నారాయణ అనువదించిన "అవ్వ" కావ్యానికి ఆంగ్ల అనువాదం "ది మదర్" పుస్తకానికి ఈ అవార్డు లభించింది. కరీంనగర్ లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలిదండ్ల నిత్యానందరావు, కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య భట్టు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రమేష్ నారాయణ అనువాదాల గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ఈ అవార్డుకు ఆయన ఆంగ్లానువాదం చేసిన "ది మదర్" ప్రాసస్త్యాన్ని కొనియాడారు. రమేష్ నారాయణకు విశిష్ట అవార్డు దక్కడం పట్ల శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, యూనివర్శిటీల విభాగం రాష్ట్ర కన్వీనర్ డా. బత్తల అశోక్ కుమార్, ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత సుంకర రమేష్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

## రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బేవనహళ్లి ఆనంద్





**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడ బీసీ భవన్‌లో జరిగిన కార్పొరే షన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వాల్మీకి రాష్ట్ర అధ్యక్షురాలు కపట రాళ్ల బుజ్జమ్మ సమక్షంలో డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బేవనహల్లి ఆనంద్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారందరికీ ప్రభుత్వ వైప్ కాల్వ శ్రీనివాసులకు, మరియు వాల్మీకి రాష్ట్ర అధ్యక్షురాలు కపటరాళ్ల బుజ్జమ్మకు, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బేవనహల్లి ఆనంద్ ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులకు, వాల్మీకి రాష్ట్ర అధ్యక్షురాలికి పూల బొకె అందించి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాయలసీమ డివిజనల్ జనరల్ సెక్రటరీగా ఉప సర్పంచ్ రాజారెడ్డి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాయలసీమ డివిజనల్ జనరల్ సెక్రటరీగా శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ రాజా రెడ్డి ని నియమించినట్టు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రాజారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేస్తానని తెలిపారు. ఏ సమస్యలు వున్న తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

## వాల్మీకుల అభివృద్ధికి కృషి చేస్తా

### - రాష్ట్ర డైరెక్టర్ డివి ఆంజనేయులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డివి ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆయన విజయవాడలో బీసీ వెల్ఫేర్ రాష్ట్ర కార్యాలయంలో సోమందేపల్లి టీడీపీ సీనియర్ నాయకులు డివి ఆంజనేయులు వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతలు స్వీకరణ మహోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు. వాల్మీకి రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ తో సహా డైరెక్టర్ లందరూ ప్రమాణ స్వీకారం ముగిసింది. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి టీడీపీ మండల కన్వీనర్ సిద్దలింగప్ప, మాజీ ఎంపీపీ వెంకటేషులు, వడ్డే సూరి, చాకర్లపల్లి శ్రీరాములు, మాగెచేరువు సర్పంచ్ నరసింహులు, నడిమిపల్లీ ఎంకె రామాంజినేయులు, కేతగనిచెరువు లోకేష్, మద్దిలేటి, మోహన్, గుడిపల్లి వెంకటరమణ, జనసేన నాయకుడు రంగేపల్లి నాగరాజు, వెలగమేకలపల్లి గోవింద్, డివి ఆంజనేయులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఉద్యోగావకాశాలు సద్వినియోగం చేసుకోండి.

### -మంత్రి కార్యాలయ నియోజక ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. సోమవారం హరీష్ బాబు సమావేశంలో మాట్లాడుతూ జనవరి 9వ తేదీన ధర్మవరం సిఎన్బి కళ్యాణ మండపంలో ఉద్యోగాల కోసం భారీ ఎత్తున పలు కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతోందన్నారు. ధర్మవరంలో నిర్వహించే జాబ్ మేళాకు యువతీ యువకులు ఉద్యోగం కొరకు ఎవరూ కూడా డబ్బులు ఇచ్చి మోసపోకండి అన్నారు. మీ ప్రతిభను బట్టి జాబ్ లోకి తీసుకుంటారు. అలా ఎవరైనా జాబ్ కొరకు డబ్బులు డిమాండ్ చేస్తే 8688466361, 7998256789 కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ జాబ్ మేళా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో నిర్వహించబడుతోంది అని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 90 ప్రముఖ కంపెనీలు తమ ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువతీ యువకులకు అందించేందుకు పాల్గొంటున్నాయి.అందరికీ హర్షవంతమైన ఉద్యోగ అవకాశాలకై ఈ జాబ్ మేళా ఒక గొప్ప అవకాశంగా బావించాలన్నారు.

## తహశీల్దారు ఆఫీసుకు నూతన ప్రింటర్ అందజేత..



**రొళ్ల మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు బొమ్మ గుండనహళ్లి బాలు రొళ్ల తహసిల్దారు ఆఫీసుకు నూతన ప్రింటర్ మిషన్ ను అందజేశారు ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు బాలుకు తహసిల్దారు, వారి సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు..



**గుడిబండ మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల కే ఎన్ పల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సురేష్ కుటుంబీకులు మడకశిర మండలం బుల్లసముద్రం ప్రధాన రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు ఆ సమయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వ్యక్తిగత కారణాలవల్ల బాధిత కుటుంబాలను పరామర్శించలేక పోయినందు వలన సోమవారం రోజు సురేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## కెఎస్ఆర్టిసి లో సాధారణ ప్రయాణికుడిలా మాజీ మంత్రి ప్రయాణం..



**రొళ్ల మేజర్ న్యూస్:** మాజీ మంత్రి సి డబ్ల్యూ సి సభ్యులు తన స్వగ్రామమైన నీలకంఠాపురానికి అతి చేరువలో ఉన్న కర్ణాటక చంద్రబావి గ్రామం నుండి బెంగళూరుకు ఒక సామాన్య ప్రయాణికుడిలా కెఎస్ఆర్టిసి బస్సు ఎక్కి తోటి ప్రయాణికుల పక్కన తాను కూడా ఓ సామాన్యుడిలా కూర్చుని తన లగేజ్ ని తన పైన పెట్టుకుని ఒక గొప్ప రాజకీయ నాయకుడు అయి ఉండి కూడా సామాన్య వ్యక్తిల సాదాసీదా ప్రయాణం చేసిన మాజీ మంత్రి సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డి.

# పీఏబీఆర్ కుడికాలువకు నీటి వేగం తగ్గింది

**-ధర్మవరం ప్రాంతానికే నీరు అందకపోతే..**
**రాప్తాడుకు ఎలా అందుతుంది**
**-అన్ని ప్రాంతాల చెరువులకు నీరు అందాల్సిందే**
**-అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**



**చెన్నై కొత్తపల్లి,మేజర్ న్యూస్** పి ఎ బి ఆర్ కుడికాలువ కింద నిర్దేశించిన అన్ని చెరువులకు నీరు అందాల్సిందేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలో చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్న నేపథ్యంలో నీటి వేగం తగ్గిందని పలువురు రైతులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకొచ్చారు ఈ నేపథ్యంలో అధికారులతో ఆమె మాట్లాడారు. ఈ ఏడాది సంవృద్ధిగా నీరు ఉన్న నేపథ్యంలో అన్ని చెరువులకు నీరు అందాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికే రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని నిర్దేశిత చెరువులు అన్నింటికీ నీరు అందించాలని తీసుకున్న విషయం గురించి ప్రస్తావించారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలంలోని చివరి చెరువు నుంచి నీరు అందిస్తున్నారని.. అయితే నీటి వేగం తగ్గడంపై ఆమె ఆరా తీశారు. ప్రస్తుతం ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు వెళ్లే నీటి ప్రవాహం తగ్గితే ఇంక రాప్తాడు నియోజకవర్గంలో నిర్దేశిత చెరువులన్నిటికి నీరు ఎలా అందిస్తారని గుర్తు చేశారు. ఎందుకు నీటి ప్రవాహం తగ్గిందని.. కేటాయింపులు ఉన్నా కూడా ఎందుకు ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ఆమె అధికారులతో చర్చించారు. అనుకున్న ప్రకారం అన్ని చెరువులకు మీరు అందించాల్సిందేనని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..

# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఎస్బిఐ విశేష సేవలు

**- పుట్టపర్తి జిల్లా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శశిధర్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాలుగు ఎస్బిఐ బ్రాంచ్ లు పదవీ విరమణ పొందిన వివిధ ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా విశేష సేవలు అందిస్తున్నామని పుట్టపర్తి జిల్లా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శశిధర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించబడుతున్న సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగుల నూతన సంవత్సరపు 2025 డైరీ ని వారు విడుదల చేశారు. అనంతరం రీజినల్ మేనేజర్ శశిధర్ కుమార్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తులు అందరూ కూడా తమ పెన్షన్ పదిలంగా ఉంచుకోవడానికి, వివిధ సేవలను అందిస్తోందని తెలిపారు. అంతేకాకుండా పెన్షన్దారులందరికీ కూడా బ్యాంకు నియమ నిబంధనల ప్రకారం రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. తదుపరి బ్యాంకు లాకర్లు, వివిధ డిపాజిట్లు, వివిధ బ్యాంకు సమస్యల పరిష్కారానికి మా బ్రాంచ్ మేనేజర్ల అందరూ కూడా తమ సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు. పెన్షన్ దారులుఅందరికీ కూడా ఎస్బిఐ బ్యాంకు సేవలపై అవగాహన కల్పించేందుకే తాను రావడం జరిగిందని తెలిపారు. త్వరలో ఈనెల మాసాంతం లోపు ధర్మవరం పట్టణము, రూరల్ పరిధిలో పదవీ విరమణ పొందిన వివిధ విభాగాల ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్బిఐ చేస్తున్న సేవలను పూర్తి అవగాహన సదస్సుతో సరియైన సమాచారాన్ని కరపత్రం ద్వారా తప్పక అందించి, మీ సేవలను తాము ఎస్బిఐ ద్వారా సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఏవేని బ్యాంకు సమస్యలు ఉన్న యెడల నేరుగా మా బ్రాంచ్ మేనేజర్లతో సంప్రదించవచ్చునని, ఎక్కడైనా మీకు బ్యాంకు సమస్యల్లో తేడా వస్తే తనకు ఫిర్యాదు చేయవచ్చునని వారు స్పష్టం చేశారు. తదుపరి విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చలపతి, కార్యదర్శి నర్సిరెడ్డి ఎస్బిఐ చేస్తున్న సేవలను వారు కొనియాడారు. తప్పక ఎస్బిఐ సేవలను పొందేలా తమ సంఘము ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు రామయ్య కోశాధికారి సుధాకర్, టౌన్ బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వర వర్ధన్, బ్యాంకు సిబ్బంది, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

**- చేనేత ప్రముఖుడు సందా రాఘవ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ కూడా చదువులో అకృత దీక్షతో మరింతగా రాణిస్తే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని చేనేత ప్రముఖుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు సందా రాఘవ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విశ్వం ఎడ్యుకేషన్ సొల్యూషన్ ఆధ్వర్యంలో పలు పాఠశాల విద్యార్థులకు అబాకస్, వేదిక్ మాథ్స్, జోనల్ సాయి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందా రాఘవ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ జోనల్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను త్వరలోనే జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య పాఠశాల చైర్మన్ కొండన్న, కరెస్పాండెంట్ జనార్ధన్, జోనల్ మేనేజర్ శివాంజనేయులు, విశ్వం తో పాటు టీం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన లయోలా ఇంగ్లీష్ మీడియంహై స్కూల్ విద్యార్థులు

**- కరస్పాండెంట్ శంకర నాయుడు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములో నిర్వహించిన జిల్లా లెవెల్ విశ్వబ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ వేది మ్యాథ్స్ లో పట్టణానికి చెందిన లయోలా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పి. మధుసూదన్ ప్రథమ బహుమతి, ఏం. భవాని ద్వితీయ బహుమతిని సాధించడం జరిగిందని పాఠశాల కరెస్పాండెంట్ శంకర్ నాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, విజ్ఞానాన్ని, నాలెడ్జ్ నువ్వు పెంచే అంశాలపై ప్రత్యేక దృష్టిని పెట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అబాకస్ విష్ణు వెలివేషన్ పోటీల్లో కూడా మా పాఠశాల నుండి కే. రితికా రెడ్డి మూడవ తరగతి ఫస్ట్ ప్రైజ్, అనంతరం పి. మధుసూదన్ 9వ తరగతి ఎం.భవాని 9వ తరగతి కూడా సాధించడం జరిగిందన్నారు.




## బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత

**-మండల స్థాయిలో కిషోర్ వికాసం పై శిక్షణ కార్యక్రమాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత అని ఎంపీడీవో చంద్రమౌళి ,తహసిల్దార్ కాజా కమాలుద్దీన్, ఎంఈఓ శ్రీనివాసులు ,సిడిపిఓ కవితా దేవి తెలిపారు. సోమవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కిషోర్ వికాసం పై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాల్యవివాహాల అరికట్టి , బాల్య వివాహ వ్యవస్థను అంతమొందించడానికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలను అరికడతామని ప్రతిజ్ఞను చేశారు. బాల్య వివాహాలను ప్రోత్సహించడం నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని, అరుణ, హెల్త్ సూపర్వైజర్ కుల్లాయప్ప, యు ఆర్ డి కమలాబాయి, ఏవో ప్రసాద్, ఏపీఓ వెంకటప్ప ,ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గ తుది ఓటర్ జాబితాను విడుదల చేసిన ఆర్డిఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం, ధర్మవరం రూరల్, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల నియోజకవర్గ కవర్ తుది ఓటరు జాబితా-2025 విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గంలో తుది ఓటరు జాబితా లో మొత్తం పురుషులు 1,22,028 ఓటర్లుగా, స్త్రీలు 1,24,247 ఓటర్లుగా, థర్డ్ జెండర్ 20 ఓటర్లుగా మొత్తం 2,46,295 ఓటర్లుగా నమోదు కావడం జరిగిందని తెలిపారు. మండలాల వారిగా వెళితే ధర్మవరం పట్టణం లో పురుషులు 52,053 ఓటర్లు, స్త్రీలు 53,524 ఓటర్లు, ఇతరులు 14 వెరసి 1, 05,591 మంది ఓటర్లు కలరని, ధర్మవరం రూరల్ పరిధిలో పురుషులు 17,280 ఓటర్లు, స్త్రీలు 17,395 ఓటర్లు, ఇతరులు ఒకటి వెరసి 34,676 మంది ఓటర్లు, తాడిమర్రి మండలంలో పురుషులు 12,857 ఓటర్లు, స్త్రీలు 12,756 ఓటర్లు, ఇతరులు ఒకటి కలుపుకొని మొత్తం 25,614 మంది ఓటర్లు, ముదిగుబ్బ మండలంలో పురుషులు 23,691 ఓటర్లు, స్త్రీలు 24, 021 మంది ఓటర్లు, ఇతరులు 1 కలిపి 47,713 మంది, బత్తలపల్లి మండలంలో పురుషులు 16,147 మంది ఓటర్లు, స్త్రీలు 16, 551 మంది ఓటర్లు ఇతరులు మూడు కలిపి 32,701 మంది ఓటర్లు కలరని తెలిపారు. మొత్తం నాలుగు మండలాలలో ఓటర్లు 2, 46,295 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

## చేనేత కార్మికుడి దీక్షకు మద్దతు తెలిపిన టీడీపీ నాయకులు




**ధర్మవరం మేజర్ న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నం దమూరి తారకరామారావుకు భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్రాప్రభుత్వాన్ని కోరుతూ పట్టుచీరల పాలిస్ కార్మికుడు బీఎల్ నరసింహులు చేపట్టిన దీక్ష సోమవారంకు 17వ రోజుకు చేరింది. దీంతో టీడీపీ నాయకులు తలారిచం ద్రమోహన్, ముత్యాలు, తారక్ తదితరులు చేనేత కార్మికుడికి మద్దతు ప్రకటిం చారు.కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని వారు కోరారు.

## బీసీ సంక్షేమసంఘం పట్టణ డైరెక్టర్ ఏకగ్రీవం



ధర్మవరం మేజర్ న్యూస్: బీసీసంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఆ సంఘంపట్టణ డైరెక్టర్ సత్యంను ఏకగ్రీవంగా ఎంపికైనట్టు ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు బండి వెంకటేశ్ తెలిపారు. ఈ మేరకు స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంసమీపం లోసత్యన్నను ఎంపిక చేశామని ఆయనతెలిపారు. ఈ సందర్భంగా బీసీసంక్షేమసం ఘంపట్టణ అధ్యక్షునితోపాటు ఉపాధ్యక్షులు గోకులరవి, కార్యదర్శి జంగమన్న, సహాయ కార్యదర్శి బెల్లం తిరుపాల్, కోశాధికారి బీటీ కొండయ్య, డైరెక్టర్లు మల్లన్న, పోతలయ్య, నాయకులు శీలానారాయణస్వామిలుశుభాకాంక్షలు తెలిపారు.

## కిశోరి వికాసంతోనే
# సమాజాభివృద్ధి సాధ్యం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కిశోరి వికాసంతోనే సమజాభివృద్ధి సాధ్యమని అనంతపురం అర్బన్ సీడీపీఓ లలితమ్మ అన్నారు. అనంతపురం లోని మహిళా ప్రాంగణంలో అర్బన్ పరిధిలోని 3, 4 సెక్టార్ల పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు, మహిళా పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలకు కిశోరి వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. మూడో రోజు(సోమవారం) నిర్వహించిన శిక్షణ తరగతులనుద్దేశించి సీడీపీఓ లలితమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కిశోరి బాలికల ఉజ్వల, ఆరోగ్యకర, సాధికారత దిశగా ఆమె వేసే ప్రతి అడుగుకు మనం చేదోడు వాదోడుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కిశోరి వికాసం పునఃప్రారంభం ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీఓల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభమైందని, 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసమ్మ కూడా పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

### ఐదుగురు అరెస్ట్... కారు, సుమో స్వాధీనం

### ఎస్సై మల్లికార్జునరెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, నల్లమాడ సీఐ నరేందర్ రెడ్డి సూచనల మేరకు కర్ణాటక మద్యం అమ్మకాలు ప్రత్యేక నిఘా ఉంచి నట్లు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి ఎస్ఐ మల్లికార్జున రెడ్డి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. మండలంలోని మహమ్మద్ బాద్ క్రాస్ వద్ద కర్ణాటక నుంచి రెండు వాహనాలలో కర్ణాటక లిక్కర్ మద్యం తీసుకొస్తుండగా పట్టు కోవడం జరిగిందన్నారు. ఇందులో 25 బాక్సుల్లో 90 ఎం.ఎల్ విస్కీ (2400 ప్యా కెట్స్), 17 బాక్సుల్లో 90 ఎం.ఎల్ సిల్వర్ కప్ ప్యాకెట్స్ (1632), రెండు బాక్సుల్లో 90 ఎంఎల్ విస్కీ 192 ప్యాకెట్లు (44 కేసులు, 4264 టెట్రా ప్యాకెట్స్) స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీటితో పాటు ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, కారు, సుమోను స్వాధీనం చేసుకొని సీట్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలం లో ఎక్కడైనా అక్రమ మద్యం, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటే సమాచారం ఇవ్వాలని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మండల ప్రజలను కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

### 16మంది బాధితులకు రూ.19లక్షలు సీఎం సహాయ నిధి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పావులూరి శ్రీనివాసరావు అన్నారు. హిందూపురం నియోజకవర్గంలోని 16 మంది బాధితులకు రూ.19లక్షలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి వరమని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఆర్థికంగా చితికి పోతారని అలాంటి పేదలకు సీఎం సహాయనిది ఆపదలో ఉన్న వారికి అపన్న హస్తం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు రమేష్, మండల కేంద్రంలో అశ్వర్థ నారాయణరెడ్డి, అమర్నాథ్, మాజీ సర్పంచ్ హెచ్ఎన్ రాము, సర్పంచ్ మంజునాథ్, చంద్రమోహన్, బాచి, చెన్నమ్మ తదితరులు పాల్గోన్నారు.

## చోళ సముద్రంలో విద్యార్థికి గాయాలు



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న లోకేష్(14) అనే విద్యార్థిని ద్విచక్రవాహనం ఢీకొంది. సోమవారం సాయంత్రం పాఠశాలను ముగించుకుని ఇంటికి వెళుతు జాతీయ రహదారిలోకి రాగానే ద్విచక్రవాహనంలో వస్తున్న వ్యక్తి విద్యార్థిని ఢీకొంది. దీంతో తల దవడకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి హైవే అంబులెన్స్ లో తరలించారు.

## రాగి పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుడి పంచాయతీ నందు రైతులకు సోమవారం రాగి పంట సాగుపై వ్యవసాయ అధికారి శేకర్ నాయక్ అవగాహన సదస్సును నిర్వ హించారు. ఇందులో భాగంగా వ్యవ సాయ అధికారి శేకర్ నాయక్ మాట్లా డుతూ గ్రామాల్లో రాగి పంటను పండించిన రైతుల నుంచి ప్రభుత్వమే నేరుగా రైతుల వద్దకు వెళ్లి రాగులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం క్వింటాలు రాగి ధర రూ.4239 రూపాయలకు కొనుగోలు చేస్తుందన్నారు. కావున రైతులు సహక రించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు శివకుమార్,ఎంపిఈఓ ప్రశాంత్ మరియు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే సోదరుడిపై చర్యలు తీసుకోవాలి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పరిటాల కుటుంబం పై ప్రజాస్వామ్యం వ్యతిరేకంగా చట్ట వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి చందు పై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు సోమవారం సత్య సాయి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సైన్యం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు, గోలపల్లి కదిరప్ప, ఏపీ ఎంఆర్‌పీఎస్ రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షుడు ఆలుమూరు రామకృష్ణ, తెలుగుదేశం రాప్తాడు మండల ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి చర్మల రాము మాట్లాడుతూ తోపుదుర్తి చందు అసభ్య వ్యాఖ్యలు ప్రజాప్రతినిధుల గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఈ విషయంపై సత్వర దర్యాప్తు చేపట్టి, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం శ్రీ శారద మునిసిపల్ ప్రాథమిక పాఠశాల నందు పనిచేయుచున్న కే గంగాధర్ ఇటీవల జరిగిన మునిసిపల్ పదోన్నతుల్లో భాగంగా స్కూల్ అసిస్టెంట్ బయాలజీ టీచర్ గా గుంతకల్లు మున్సిపాలిటీకి పదోన్నతి పై వెళ్తున్న సందర్భంగా ఎస్టీయూ ఆధ్వర్యంలో ఉపాధ్యాయునికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎస్టియు ఏపీ జిల్లా ఆర్థిక కార్యదర్శి యంగో బ్రే నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు గంగాధర్ మంచి నిబద్ధత క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయుడిగా పాఠశాలకు సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధ్యక్షుడు సమివుల్లా, వసీం, రాము, బాలకృష్ణ, భీమప్ప, హరీష్ ఈశ్వర్ పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తులకు తీవ్ర గాయాలు..



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలో గల చిట్నడుగు గ్రామ సమీపాన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు గాయపడిన వారిని 108 వాహనం ద్వారా మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు నలుగురిలో ఇద్దరినీ మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు డాక్టర్ల సమాచారం.

## పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** పదవతరగతి విద్యార్థుల కోసం ఎస్టియు రూపొందించిన స్టడీ మెటీరియల్ గీర్వాణి స్వచ్ఛంద సంస్థ సహకారంతో సోమవారం నంబుల పూలకుంట, గూటిబైలు, ధనియాని చెరువు, కేజీబీవీ తదితర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదివే పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్టియు స్టడీ మెటీరియల్ రూపొందించిందని, ఈ మెటీరియల్ అన్ని సబ్జెక్టులలో చాప్టర్ వారీగా వెయిటేజ్ ప్రకారం ముఖ్యమైన ప్రశ్నలు పొందుపరుస్తూ రూపొందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సబ్జెక్టు నిపుణులతో రూపొందించిన ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థులు ఈ మెటీరియల్ చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్, ప్రధానోపాధ్యాయులు శాంతమ్మ ,శిరీష, బోగాతిరెడ్డి, కేజీబీవీ ఎస్ ఓ రెహానా, రూపా రాణి, శివయ్య, సందీప్, రహీం, రమణయ్య, చిన్నోడు, స్రవంతి, ప్రసాద్, దివాకర్, ముబారక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ క్లాప్ మిత్రలు వినతి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** సిఐటియు నాయకులు, స్వచ్ఛభారత్ క్లాప్ మిత్ర కార్మికులు సోమవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో



ఈఓఆర్డికి వినతి పత్రం అందజేశారు. సిఐటియు మండల కన్వీనర్ కుల్లాయప్ప మాట్లాడుతూ ఓబులదేవరచెరువు మండల గ్రామపంచాయతీ లోని పనిచేస్తున్న టువంటి స్వచ్ఛభారత్ క్లాఫ్ మిత్ర కార్మికుల పెండింగ్ లో ఉన్న క్లాప్ మిత్రలకు 9.నెలలు జీతాలను, స్వచ్ఛ భారత్ 7 నెలల జీతాలను మంజూరు చేయాలని ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. అలాగే వారి జీవన ఉపాధి కష్టంగా ఉన్నదని ప్రభు త్వం పెండింగ్ లో ఉన్న వేతనాల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షం లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కార్మికులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజినప్ప, లక్ష్మీదేవి, నిర్మల, శ్రావణి, నాగమ్మ, సాలెమ్మ, భాగ్యమ్మ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు పంపిణీ చేయాలని వినతి



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంతోపాటు రూరల్ మండలం లో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో తాసిల్దార్ కి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు పక్కా గృహం మంజూరు చేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నాయకులు వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ, ఏఐటియుసి మధు నాయక్, ఇతర నాయకులు ఉన్నారు.

# ఇదేమి రికార్డు రూమ్

-ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు
-రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తం
పట్టించుకోని ఉన్నతాధికారులు
రికార్డులు తారుమారైతే ఇక అంతే సంగతులు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు సరిహద్దు ప్రాంతాలలోని వారికి ఇదో పెద్ద దుఃఖ దాయని. కానీ ఇక్కడ రికార్డు రూము నిర్వహణ అక్కడి ఉద్యోగులు సిబ్బందికి అత్యంత తలనొప్పిగా మారింది. గుట్టలు గుట్టలుగా పడి ఉన్న చిందరవందర రికార్డులతో తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత కీలకంగా వ్యవహరించే విభాగం రికార్డు రూము వ్యవహారం. కానీ దానికి పూర్తిస్థాయిలో కార్యాలయాన్ని కేటాయించకుండా తగిన రూములు కనిపించకపోవడంతో అక్కడి సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారు. కనీసం పట్టించుకునే వాడు లేక పరిస్థితి దయనీయంగా మారింది. ఈ వ్యవహారంపై ఉద్యోగులు అనేకసార్లు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన కనీసం పట్టించుకునే పాపాన పోవడం లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిర్లక్ష్యపు జబ్బు అంటుకుంది. రికార్డులు తారుమారైతే పరిస్థితి అత్యంత దయనీయంగా మారుతుంది. ఇప్పటికే కొన్ని సంవత్సరాలకు సంబంధించిన రికార్డులు తారుమారై తీవ్ర అవస్థలు లబ్ధిదారులు పడుతున్నారు. అవేమీ పట్టించుకోకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్యపు వ్యవహారంతో పరిస్థితి పూర్తి అధ్వాన్నంగా మారింది. పట్టించుకునే వారు లేక తీవ్ర అవస్థలను పడుతున్నారు.

## ఉద్యోగుల అవస్థలు వర్ణనాతీతం

తమ రికార్డు సెక్షన్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యంత కీలకమైన విభా గం. అందులోని ప్రతి కాగి తపు ముక్క ఎంతో ఉపయో గకరమైనది. ఎవరన్నా పుట్టిన, చనిపో యిన, ప్రమాదానికి గురైన, ఎవరై నా ఇతరులతో బాధిం పబడిన వారి ద్వారా గాయపడిన పూర్తి వివరాలు రికార్డు రూములోనే ఉంటా యి. అలాంటి రికార్డు రూముకు పూర్తిస్థాయిలో వసతులను కల్పించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులది. వారి దృష్టికి వేలసార్లు వందలసార్లు తమకు రూములను కేటాయించి తగిన వసతులను కల్పించమని అక్కడి సిబ్బంది కోరారు. ఏకంగా రికార్డు రూములోని రాకులు కూడా పక్కకు వాలిపోతున్నాయి. కానీ అధికారులలో మాత్రం ఏ మాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చొరవ చూపి రికార్డు రూముకు పూర్తిస్థాయిలో స్థలాన్ని కేటాయించి తగిన వసతులను కల్పించాలని అక్కడికి వచ్చే బాధితులు తీవ్ర ఆవేదనతో వ్యక్తం చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# శింగనమలకు పోవడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి..





-దండు శ్రీనివాసులు
-జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్
ఎమ్మెల్యే శ్రావణిశ్రీలకు వినతిపత్రం సమర్పించిన దండు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రానికి వెళ్ళుటకు అనంతపురం నుండి తాడిపత్రి వరకు నిర్మిస్తున్న సిక్స్ వే రహదారిపైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు శింగనమలలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ సిక్స్ వే రహదారి నుండి శింగనమలకు పోవడానికి,రావడానికి బ్రిడ్జి లేకపోవడంతో ప్రయాణికులు,వాహనదారులు సిక్స్ వే హైవే రహదారిపైన దాటుకోవాల్సిన పరిస్థితి వుండటంతో పాటు పెను ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శింగనమల మండల ప్రజల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు సెంటర్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు. దండు శ్రీనివాసులు అందించిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మరియు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తక్షణమే స్పందించి సిక్స్ వే రహదారి వద్ద నెలకొన్న సమస్యను పరిశీలించారు.సిక్స్ వే రహదారిపై బ్రిడ్జి నిర్మించడం లేదంటే ఎమి చేస్తే సమస్య పరిష్కారం అవుతుందో మండల ప్రజలతో పాటు అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి శాశ్వతంగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజలతో సమావేశం నిర్వహించకపోవడమే పెద్ద సమస్య.. జిల్లా కలెక్టర్

సిక్స్ వే రహదారి నిర్మించేటప్పుడు శింగనమల గ్రామస్థులతో పాటు మండల ప్రజలతో ఎటువంటి సమావేశం నిర్వహించకుండా రహదారి నిర్మించడం వలనే అసలు పెద్ద సమస్యగా మారిందని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకపోవడంతో పాటు శింగనమల వాసుల కోసం ప్రమాదాలను నివారిస్తూ ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు స్టాఫ్ తో పాటు బస్సు షెల్టర్ కూడా ఎర్పాటు చేసేలా చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ హామినిచ్చారు.

## నేటి దినపత్రిక సూర్యకు ప్రత్యేక కృతజ్ఞతలు...

అనంతపురం తాడిపత్రి సిక్స్ వే రహదారి నుండి శింగనమలకు పోవడానికి,రావడినికి బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనాలు ప్రచురించిన నేటి దినపత్రిక సూర్య పత్రిక యాజమాన్యానికి,బ్యూరో మరియు విలేకరులకు మండల ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు,పలు ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మేజర్ న్యూస్ ప్రచురించిన పలు కథనాలను జతపరిచి జిల్లా కలెక్టర్ కు మరియు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ లకు పూర్తి వివరంగా తెలియజేశామని వివరించారు. ఈ విధంగా మండల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వస్తున్న నేటి దినపత్రిక సూర్య విలేకరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకి 41 ఫిర్యాదులు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో అడిషనల్ ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేస్తూ సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆన్లైన్ మోసాలు, భూ సమస్యలు, భార్యాభర్తల గొడవలు అత్తారింటి వేధింపులు, తదితర సమస్యలపై ఈ రోజు మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు హరితో పాటు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలు అవాస్తవం

- జిల్లా అధికారిణి నిర్మలా జ్యోతి



**పుట్టపర్తి క్రైం, మేజర్ న్యూస్ :** తనపై కొందరు చేస్తున్న అవినీతి ఆరోపణలు అన్నీ అవాస్తవమే అని శ్రీ సత్య సాయి జిల్లా బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని నిర్మల జ్యోతి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో కొన్ని సంఘాల నాయకులు బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారినిపై అవినీతి ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ఫిర్యాదుదారులను అడగగా, తమ వద్ద ఏమీ లేవని చెప్పినట్టు తెలిసింది. అయితే అవినీతి ఆరోపణలకు సంబంధించి ఆధారాలు లేకపోతే తనపైన అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపైన పోలీసులకు ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ తనకు సూచించినట్లు జిల్లా అధికారిని తెలిపారు. తాను ఇప్పటివరకు ఏలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, కావాలనే కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు.

## అంగన్వాడీలకు
# సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి
### యూనియన్ ఆవిర్భావ దినోత్సవంలో సీఐటీయూ మల్లికార్జున డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఐసీడీఎస్ సంస్థలో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాయదుర్గం ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ అంగన్వాడీ వర్కర్లతో కలిసి సీఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటియు అనుబంధం) ఆవిర్భవించి నేటితో 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగన్వాడి వర్కర్లకు , హెల్పర్లకు, మినీ అంగన్వాడీ వర్కర్లకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ ఆవిర్భవించినప్పటి నుండి నేటి వరకు అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై అనేక రాజీలేని పోరాటాలను చేసి అనేక సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా అంగన్వాడి వర్కర్లు చేసే పోరాటాలను అణిచివేయాలని ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు, కుతంత్రాలు చేసినా వాటన్నింటినీ ఎదిరించి అంగన్వాడి వర్కర్లు ఐక్యంగా పోరాటాలను కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వీరికి గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్డ్ అయిన అంగన్వాడి వర్కర్లకు నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జీవోను ఇవ్వాలని, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు ఎవరైనా మరణిస్తే వారికి మట్టి ఖర్చుల జీవో ఇవ్వాలని, కనీస వేతనం 26వేల రూపాయలను అమలు చేయాలని, ప్రస్తుతం ఉన్న అన్ని యాప్లను కలిపి ఒకే యాప్ గా మార్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లు అందరూ తమ హక్కుల సాధనకై రానున్న రోజుల్లో యూనియన్ చేసే పోరాటాలలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ, కార్యదర్శి మేరీ, కోశాధికారి రాధమ్మ మరియు సెక్టార్ లీడర్లు మెహ్రూన్, రాధిక ,అనురాధ , రూప, ఉల్లిగమ్మ, రుద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే హక్కుల సాధన
### బెస్త సామాజిక వర్గాన్ని విస్మరించిన ప్రభుత్వాలు..
### బెస్తలకు స్మశాన స్థలాన్ని కేటాయించాలి..
### బెస్త సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కర్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అందరం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించుకోవచ్చని బెస్త సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ అన్నారు. పట్టణంలోని భం భం స్వామి ఆలయ ఆవరణంలో సోమవారం బెస్త సామాజిక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి చేపలనే పట్టుకుంటూ జీవనం సాగిస్తున్న గంగపుత్రులైన బెస్తలను రాజకీయ రంగంలో రాకుండా ప్రభుత్వాలు అడ్డుపడుతున్నాయన్నారు. తమ ముఖ్యమైన వృత్తి చేపల పెంపకం మరియు విక్రయాల వల్ల దేశ , రాష్ట్ర సంపద పెరగటానికి బెస్త సామాజిక వర్గం ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రాణాలకు తెగించి సముద్ర వేట ద్వారా మత్స్య సంపాదన సృష్టించి, ఎగుమతులు ద్వారా ప్రభుత్వాలకు ఆదాయం సమకూరుస్తున్న గంగపుత్రలను ప్రభుత్వా లు గుర్తించాలన్నారు. బెస్తలు రాజకీయంగా, ఆర్థిక , సామాజిక రంగాల్లో ముందుకు వెళ్లడానికి ప్రభుత్వాలు సహకారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రాయదుర్గం పట్టణంలో తరతరాలుగా సున్నపు బట్టీలు పెట్టుకొని, సున్నం తయారుచేసి జీవనం సాగిస్తున్నారన్నారు. అలాంటి సామాజిక వర్గానికి ఉన్న స్మశాన స్థలంలో కొంతమంది రాజకీయ నాయకుల అండదం డలతో కబ్జాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. ఈ విషయమై జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. బెస్త వారి శ్మశానవాటికకు స్థలం కెటాయించేలా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ , కాల్వ శ్రీనివాసులు చొరవ చూపాలని కోరారు. బెస్త సామాజిక వర్గీయులందరూ ఐకమత్యం తో ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. అనంతరం నియోజకవర్గంలోని మండలాల వారీగా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రి స్వామి, లక్ష్మీకాంతమ్మ. జానకి, శాంతిరాజు, కండక్టర్ నాగరాజు, వేమన్న, రిటైర్డ్ ఎస్ఐ సూర్య నారాయణ, భాస్కర్ , బెస్త రాము , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓకు వినతిపత్రం
# అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు సోమవారం ఆర్డీవోకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై. భీమలింగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కులగనన సర్వేలో గతంలో వాలంటరీ ద్వారా కొన్ని తప్పిదాలు ఉన్నాయని, మాదిగలను క్రిస్టియన్లుగాను, అలాగే ఆంధ్రప్రదేశ్లో ఆర్థికంగాను, సామాజికంగాను, రాజకీయంగాను, ఉద్యోగ పరంగాను అభివృద్ధి చెంది బి. సి. లుగా చెలామణి అవుతున్న కురుబ సామాజిక వర్గం వారిని కొన్ని కొన్ని సచివాలయలలో ఎస్సి లుగా గుర్తించారు. అలాంటి వారిని ఎస్సి జాబితాలో నుండి తొలగించి వారిని బిసి లు గానే గుర్తించాలి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సి వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు ఆర్థికంగాను, సామాజికంగాను, రాజకీయంగాను అభివృద్ధి చెందక చదువుకున్న మాదిగ బిడ్డలు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారు. ఇలాంటి సమయంలో మళ్ళీ ఇప్పుడు కురువ సామాజిక వర్గాన్ని ఎస్సి లుగా గుర్తిస్తున్నారు. వెంటనే వారిని, ఎస్సి జాబితాలో నుండి తొలగించాలని, అలాగే మాదిగ బిడ్డలను క్రిస్టియన్ జాబితాలో నుండి తొలగించి వారిని ఎస్సి లుగా గుర్తించాలన్నారు. అలాగే అవకతవకలును సరిచేసుకోవడానికి కొంత సమయం పొడిగించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను కలుపుకొని ఆర్డివో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడుతామని మాట్లాడం జరిగింది. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై భీమలింగ, నియోజకవర్గం ఇంచార్జ్ వై. ఎర్రిస్వామి, పట్టణ అధ్యక్షులు బి. సంపత్ కుమార్, అధికార ప్రతినిధి రమేష్, ప్రధానకార్యదర్శి బుర్ల రాజేష్, అశోక్, మస్తాన్, దుర్గ ప్రసాద్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవాని రవికుమార్‌కు
# మెగాస్టార్ చిరంజీవి ఆత్మీయ పలకరింపు..
### పేరు పెట్టి యోగక్షేమాలు అడగడంతో భవాని భావోద్వేగం..





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవానీని మెగాస్టార్ అన్నయ్య చిరంజీవి ఎంతో ఆత్మీయంగా పలకరిస్తూ.. హాయ్ భవాని ఎలా ఉన్నావు.. స్వీట్స్ షాప్ బాగా జరుగుతోందా.. అంటూ ప్రేమగా దగ్గరికి తీసుకొని ఆలింగనం చేసుకోవడంతో భవాని రవికుమార్ భావోద్వేగానికి గురయ్యారు. భారతదేశంలోనే లెజెండ్రీ పర్సనాలిటీ అయినా చిరంజీవి తన పేరును గుర్తుపెట్టుకొని మరి ప్రేమగా పలకరించడంతోపాటు.. జీవితంలో నీవు మరింత ఉన్నత స్థాయికి రావాలని ఆశీర్వదించడం నా జీవితంలో మర్చిపోలేని మధుర క్షణాలని భవాని రవికుమార్ పేర్కొన్నారు. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో నూతన సంవత్సరంలో సేవ కార్యక్రమాలకు పునరంకితమవుతామని భవాని పేర్కొన్నారు.



# 19న గిరిజన ఆదివాసి సమ్మేళన సభను జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 19న విజయవాడలో నిర్వహించనున్న గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు జిల్లా వ్యాప్తంగా ఆదివాసీలు, గిరిజనులు తరలివచ్చి జయప్రదం చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు జి మల్లికార్జున నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలనీ గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం బెంగళూరు ఎర్ర భాస్కర్ నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ రవిరాజ్, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస నాయక్, జాతీయ సలహాదారులు డి. నారాయణస్వామి నాయక్, జిల్లా అధ్యక్షుడు సాకే ఆనంద్, రాయలసీమ యువజన అధ్యక్షుడు డి.భాస్కర్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డీకే రామలింగం, జిపిఎస్ నాయకులు ప్రసాద్ నాయక్, మురళీకృష్ణ నాయక్,నాగరాజు,టి.మల్లికార్జునతదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల
# పెండింగ్ బకాయిలు చెల్లించాలి
### - ఎపియస్టీఎ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నరేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వి.ఆర్.పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పెనుకొండ మండల కమిటీ ఎన్నిక కోసం జిల్లా ఉపాధ్యక్షుడు విజయకుమార్ నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని భవిష్యనిధి, ఎపిజిఎల్ఐ లోన్లు, సరండర్ లీవ్ మొత్తాలను వెంటనే చెల్లించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముప్పై శాతం మధ్యంతర భృతి చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెనుకొండ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**పెనుకొండ మండల కమిటీ :**

మండల అధ్యక్షుడిగా యన్ విజయ కుమార్, ప్రధాన కార్యదర్శిగా హెచ్.బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె.రాజేష్ నాయక్ జాయింట్ సెక్రటరీగా డి.వలీవుల్లా కోశాధికారిగా యస్.షహబాజ్ బాను కార్యదర్శులుగా జి.సి.వెంకటేష్, బి.వర ప్రసాద్, యస్.రాధమ్మ, ఎ.హేమలత, కె.విజయలక్ష్మి ఉపాధ్యక్షులుగా యస్ వెంకటనాయక్, విశ్వనాథ్, యస్.సునీతమ్మ, యస్.సత్యవతి జిల్లా కౌన్సిలర్స్ గా కాడిశెట్టి శ్రీనివాసులు, సి.నరేష్ కుమార్, యల్.విజయకుమార్ నాయక్, డి.శ్రీనివాసులు కె.హరితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



## ఎస్‌టియు కాలమాని, డైరీ ఆవిష్కరణ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో స్థానిక ఎంఆర్‌సి భవనం నందు, ఎంఈఓ గంగప్ప చేతుల మీదుగా ఎస్‌టియు డైరీ కాలమాని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం గోబ్రే నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలకు కావస్తున్నప్పటికీ ఉపాధ్యాయులకు రావలసిన డిఏ బకాయిలు అదేవిధంగా 12వ పిఆర్సిని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా కౌన్సిలర్ వసీం, రాము, భీమప్ప, భీలు నాయక్, ఉషారాణిచ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జెమినీ ప్రసాద్ మృతి అత్యంత బాధాకరం

### సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్ర దిగ్భ్రాంతి

### నిజమైన పాత్రికేయ విలువలతో బ్రతికిన వ్యక్తి ప్రసాద్ అన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ :** సీనియర్ పాత్రికేయుడు జెమిని ప్రసాద్ మృతిపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేవాప్రసాద్ తీవ్ర అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందిన సంఘటన తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా ప్రతినిధిగా ఉంటూ అనేక సేవలు అందించిన ప్రసాద్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. సిటీ కేబుల్ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి సుదీర్ఘకాలం పాటు మీడియా రంగంలో పనిచేసిన ఆయన సేవలు వెలకట్టలేనవన్నారు. ఏ రోజు స్వార్థ ప్రయోజనాల కోసం ఆయన పనిచేయలేదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ఆసుపత్రిలో అనుమానాస్పద వ్యక్తి.. పోలీస్ స్టేషన్‌కు తరలింపు





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ వార్డులో అనుమానంగా తిరుగుతున్న వ్యక్తిని నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్కు సెక్యూరిటీ సిబ్బంది తరలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగంలో ఎలాంటి అనుమతి లేకుండా అక్కడి ప్రసవానికి వచ్చిన వారి బంధువులతో మూడు వేలు అందిస్తే సిజేరియన్ చేయిస్తానని చెప్పి అనుమానాస్పదంగా వ్యక్తి తిరుగుతుండగా గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అతనిని అడ్డుకున్నారు. దీంతో తాను ఉద్యోగిని అని తెలిపే తనకు తన వ్యక్తిగత ఇబ్బంది కారణంగా ఇక్కడికి వచ్చానని చెప్పాడు. అయితే తనకు ఉన్నతాధికారులు చెప్పినట్లు అబద్ధాలు చెబుతూ ఇస్తానుసారంగా సెక్యూరిటీ సిబ్బందిపై విరుచుకుపడ్డాడు. దీంతో అతనిని ఆటోలో స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ఇలాంటి మోసాలు చోటు చేసుకున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

### శ్రీ సత్యసాయి జిల్లా

## డిడి నిర్మలా జ్యోతిని సస్పెండ్ చేయాలి

### గ్రీవెన్స్‌లో కలెక్టరుకు వినతిపత్రం - పిఎస్‌యు



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి పిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి నిర్మలా జ్యోతి పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిణి గా పనిచేయుచున్న నిర్మల జ్యోతి అవినీతికి హద్దు అదుపులేకపోతున్నది. సత్య సాయి జిల్లా పరిధిలోని వార్డన్లను బెదిరించి లక్షల రుపాయలు దండుకున్నారు. ఎబిసిడబ్ల్యుఓ, ఏర్పాటు చేసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరించుచున్నారు. ఒక్కోక్క హెచ్‌డబ్ల్యుఓ వర్కర్ బదిలి, డిప్యుటేషన్, ఇన్–చార్జులకు రూ.50000ల నుండి రూ.1,50,000ల వరకు వసూలు చేసియున్నారని ఆరోపణలు వున్నాయి. తనకు సహకరించని వారిని తన కోటరీ తో దాడిచేయించి భయభ్రాంతులకు గురిచేస్తారని తెలిపారు. వార్డన్ల నుండి రూ.30,000ల నుంచి రూ.50,000ల వరకు వసూలు చేశారని, ఇలా ఇప్పటికె దాదాపుగా 50 మెమోల వరకు ఇచ్చి అనుకూలంగా ఉన్న హిందూపురం ఏ బి సి డబ్ల్యూ సుబ్బారాయుడు పెద్ద తప్పుచేసినా కూడా చిన్న మెమో కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇతరులను మాత్రం చాలా ఇబ్బందులు పెడుతారని తెలిసిందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రమేష్ అనే ఒక పొరుగు సేవల వర్కర్ ద్వారా వార్డన్లకు ఫోనులు చెయించి అతను ఫోను నుండి ఆమె డబ్బులు డిమాండ్ చేసి తీచుకుంటున్నారని ప్రచారం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ శాఖ పరమైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయవలసిందిగా కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు కేశవ, నందకిషోర్, భరత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



### మాభూమి కాజేసి..

## మాపైనే కేసులు

**రొద్దం, మేజర్ న్యూస్ :** మా భూమి కాజేసీ మాపైనే కేసులు పెట్టి బెదిరిస్తున్నారని చిన్న మహమ్మద్ సాబ్ కుటుంబ సభ్యులు సోమవారం తహశీల్దార్ నాగేంద్రకు ఫిర్యాదు చేశారు. రొద్దం గ్రామానికి చెందిన నిరుపేదలైన చిన్న మహమ్మద్ సాబ్ కు 1959 సంవత్సరంలో అప్పుటి ప్రభుత్వం రొద్దం పొలం సర్వే నంబర్ 166 -13 లో నాలుగు ఎకరాల 85 సెంట్లు వ్యవసాయ భూమిని మంజూరు చేసింది. ఈ భూమిలో ఇదే గ్రామానికి చెందిన చాకలి నాగన్న కుమారుడు చాకలి ఉమా శంకర్ భార్య పేరున సర్వే నంబర్ 166-13ఎగా సృష్టించుకుని వన్ బి పొందాడని బాధితులు తెలిపారు.

ఆ భూమి తనదని చిన్న మహమ్మద్ సాబ్ కుటుంబ సభ్యులు అతనికి తెలిపిన పట్టించుకోకుండా అదే భూమిలో ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటుకున్నాడు. ఆ మొక్కలు తొలగిపోవడంతో ఆ భూమి నాదే అని చిన్న మహమ్మద్ కుటుంబ సభ్యులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై నరేంద్ర వారిని పిలిపించి సమస్యను పరిశీలించకుండా దురుసుగా మాట్లాడుతున్నాడని కుటుంబ సభ్యులు షరీఫ్ వాపోయాడు. 50 సంవత్సరాలుగా మా అనుభవంలో ఉన్న భూమిని మాకు దక్కకపోతే పోలీస్ స్టేషన్ ఎదుట మా కుటుంబమంతా విషం తాగి ఆత్మహత్య చేసుకుంటామని తెలిపాడు. పై అధికారులు స్పందించి పరిశీలించి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

### నేడు ఆంజనేయస్వామి

## విగ్రహ మహోత్సవం

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టుఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు ఈనెల 7వతేదీ ను ంచి 11వతేదీ వరకు జరుగుతాయన్నారు. 7న సాయంత్రం పుణ్యాహ వాహనం, కలిశస్థాపన, రక్షాబంధన, 8న హోమాలు, 95 ఆంజనేయస్వామి విగ్రహప్రతిష్టామహోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 10న, అభిషేకాలు, అర్చనలు, వైకుంఠ ద్వారా ప్రవేశం అనంతరం సాయంత్రం తిరు కల్యాణోత్సవం ఉంటుందన్నారు. 11న శాంతిహోమాలు, పూర్ణాహుతి, బలిహరణం,కలిశ ఉద్వాసన, మహామంగళహారతితో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.



## ఆప్ ష్టా క్యాలెండర్ ఆవిష్కరణ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఏం ఆర్ సి ప్రాంగణంలో సోమవారం ఆప్ ష్టా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆప్ ష్టా జిల్లా ఉపాధ్యక్షులు కిష్టప్ప,ఆప్ ష్టా మండల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఎంఈఓ ఆంజనేయులు నాయక్ ని సన్మానించి, ఆయన చేత క్యాలెండర్ లు ఆవిష్కరింపజేశారు, ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది రాజు, కవిత, రాజు, కిష్ట, మంజు పాల్గోన్నారు.

## అట్టడుగువర్గాల అభ్యున్నతికి కృషి చేయండి..

### రాష్ట్ర వాల్మీకి, బోయ ,కురుబ కార్పొరేషన్ నూతన కార్యవర్గ సభ్యులకు కాలవ సూచన.



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** వెనుకపడ్డ వాల్మీకి, బోయ, కురుబ సామాజికవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. విజయవాడ లోని వెనుకపడ్డ తరగతుల సంక్షేమ భవన్లో సోమవారం వాల్మీకి, బోయ, కురుబ రాష్ట్ర కార్పొరేషన్ నూతన కార్యవర్గ సభ్యులచే ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో వాల్మీకి–బోయ కడుపేదరికంలో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన చెందారు. వారి జీవితాల్లో వెలుగులు నింపుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి చేయుతనివ్వాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ బాబులకు తమపై ఉన్న ప్రత్యేక అభిమానం, విశ్వాసముతో రాష్ట్ర పదవులకు ఎంపిక చేశారన్నారు. ప్రతి సభ్యులు తమ విధులపట్ల అంకితభావంతో పనిచేసి మనపై ఉంచిన నమ్మకాన్ని తప్పక నిలబెట్టాలన్నారు. వాల్మీకి, బోయ సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలనే దశాబ్దాల ప్రతిపాదనపై చంద్రబాబు నాయకత్వంలోని గత టిడిపి ప్రభుత్వంలోనే రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించారని గుర్తు చేశారు. ఆ తరువాత అధికారంలో వచ్చిన జగన్ ప్రభుత్వం ప్రాంతాల వారిగా చిచ్చుపెట్టి ఈ ప్రతిపాదన తొక్కిపెట్టిందని విమర్శించారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలోనూ ఎన్డీయే బలపర్చిన కూటమి పార్టీలే అధికారంలో ఉన్నందున ఎస్టీ ల్లో చేర్చాలనే న్యాయమైన సమస్యపై తప్పక సానుకూల నిర్ణయం లభించే వీలుందన్నారు. సభ్యులు ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లి సఫలీకృతమైయ్యేలా చేస్తారనే ఆశాభావం వ్యక్తపరిచారు.





# పంచాయతీల్లో ప్రజా సమస్యల పరిష్కారం పై చొరవ చూపండి

### మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, కనీస అవసరాలకు సంబంధించి సమగ్ర నివేదిక పొందుపరిచామని, వాటి పరిష్కారానికి అధికారులు తమ వంతు కృషి చేయాలని మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. సోమవారం మండలంలోని లత్తవరం, లత్తవరం తండా పంచాయితీల్లో కనీస అవసరాలు, మౌలిక వసతుల కల్పనకు సంబంధించి సమగ్ర నివేదికను మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప అధికారులకు అందజేశారు. గ్రామాల్లో పరిష్కరించాల్సిన సమస్యలను నివేదికలో పొందపరచామని వాటిని పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. లత్తవరం, లత్తవరం తండాకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా తొలుత ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా కు అందజేశారు. అనంతరం ఎంపీడీవో రవి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి శుభకర్, ఉపాధి ఏపీవో విమల, పోలీస్ సిబ్బందికి అందజేశారు.

వీలైనంత త్వరగా పంచాయితీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు చర్యలు చేపట్టాలని మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆషేరు బాబు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, లత్తవరం, లత్తవరం తండా ఉప సర్పంచులు, స్థానికులు వంకలపాటి మోహన్, సుంకన్న, పంచాయతీ గౌరవ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా అంకె ఈశ్వరయ్య ప్రమాణ స్వీకారం...

### బోయ వాల్మీకుల ఆర్థిక స్వాలంబనకు కృషి చేస్తా..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా సోమవారం విజయవాడలోని బీసీ సంక్షేమ భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, వాల్మీకి కార్పొరేషన్ చైర్పర్సన్ కపట్రాళ్ల బుజ్జమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ.. వాల్మీకి బోయల ఆర్థిక స్వాలంబన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో పేద వాల్మీకుల అభ్యున్నతికి పాటుపడతానని పేర్కొన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అందర్నీ కలుపుకొని పనిచేస్తానని ఈశ్వరయ్య అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జ్ మంజునాథ్ గౌడ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు జగదీష్, మౌళి శ్రీకాంత్ రెడ్డి, దావూద్, అశ్వర్థ, హరి, తాతయ్య నజీర్ భాష, దూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

# కారాగారాన్ని తలపిస్తున్న నారాయణ విద్యాసంస్థలు

### కనీస వసతులు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు..

### ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఆర్ ఐ ఓ వెంకటరమణా నాయక్..

### కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వీ డిమాండ్..

### ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం శివార్లలోని నారాయణ బాలుర కళాశాలలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు లేకుండా నరకయాతన అనుభవిస్తున్నారు. అసలు ఇది కళాశాలనా లేక కారాగారమా అన్న విధంగా అక్కడ పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన ఆధారాలతో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు సోమవారం స్థానిక కలెక్టరేట్లో అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ... విద్యార్థులను కళాశాల యాజమాన్య సిబ్బంది బానిసలుగా చూస్తోందని మండిపడ్డారు. ఉదయం 7:30 గంటలు దాటిన తర్వాత టిఫిన్ కూడా పెట్టడం లేదని మధ్యాహ్నం వరకు విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇక ఉదయం పూట నీరు రాకపోవడంతో అర్ధరాత్రి స్నానాలు చేస్తున్నారని, వాష్రూమ్స్ టాయిలెట్స్ వారానికో పది రోజులకు ఒకసారి శుభ్రం చేయడం వల్ల ఇతరత్రా చర్మవ్యాధులకు గురవుతున్నారన్నారు. నారాయణ కళాశాలలో జరుగుతున్న వ్యవహారమంతా ఆర్ఐవో వెంకటరమణ నాయక్ కు తెలిసినా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న విషయాలు విద్యార్థి నాయకులకు చెబితే టీసీలు ఇచ్చి పంపిస్తామని విద్యార్థులను బెదిరిస్తున్నారని, తక్షణమే కళాశాల డీన్ శ్రీనివాస్ రెడ్డి, ఏటీఎం చంద్రశేఖర్ రెడ్డి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి నారాయణ కళాశాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మంజునాథ గౌడ ప్రమాణ స్వీకారం.

### పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గా మంజునాథ్ గౌడ సోమవారం విజయవాడలో అట్టహాసంగా తన ప్రమాణస్వీకారం చేసారు. ఈ ప్రమాణస్వీకారానికి ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,



హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి హాజరై మంజునాథ్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమలాపురం శంకర్, ధను కురుబ సోదరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మట్టి పరీక్ష శిక్షణ కార్యక్రమం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి కార్యాలయంలో మంగళవారం నుండి మట్టిపరీక్ష శిక్షణ నిర్వహిస్తున్నట్లు రైతు ఉత్పత్తి ధరల కంపెనీ లిమిటెడ్ సీఈవో నరసింహమూర్తి తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్(ఐఐఆర్ఆర్) మరియు డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ వారి సహకారంతో ఏర్పాటు ఏర్పాటు చేస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు పాల్గొనాలని వారు పేర్కొన్నారు. రైతులు పొలాలలో అధికదిగుబడి రావడానికి, మట్టిపరీక్ష చాలా అవసరం ఈ మట్టి పరీక్ష ద్వారా పొలాలు నాణ్యత ప్రమాణాలు గ్రేడ్లను లెక్కించడానికి అనువుగా ఉంటుంది అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా రైతులు మట్టిపరీక్ష చేసుకున్నట్లయితే ఏలాంటి మందులు వాడాలి అనే సలహాలు కూడా అందించబడును నేటి నుండి కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారి ఆధ్వర్యంలో మట్టి పరీక్ష చేయబడును. రెతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ అశోక్, వాణి అంజి, మరియూ డైరక్టర్ ఎంవీ లక్ష్మీపతి, సీఈఓ డీయం నరసింహ మూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగభూషణ, ఆంజి, ఆనంద్, రాజేష్, లోకేష్, వలి తదితరులు పాల్గొన్నారు.

# ఈ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం అమలు చేయాలి..

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రధానమైన తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాయిదా వేయడం దారుణమన్నారు. తక్షణమే తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తున్నట్టు మార్గదర్శకాలు ఇవ్వని పక్షంలో విద్యార్థులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని పరమేష్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శిలు రాచేపల్లి సూర్య ప్రకాష్, వెంకీ భీమేష్ వంశీ జిల్లా నాయకులు సోము సాయి విజయ్ అజయ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మేపల్లి పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించండి..దేగల లలితమ్మ, దేగల కృష్ణమూర్తి



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో జరిగిన నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ గుమ్మేపల్లి పంచాయితీలోని గుమ్మేపల్లి, ఏకులనాగేపల్లి గ్రామాలలో ప్రధానంగా సిమెంట్ రోడ్లు,డ్రైనేజీ పనులకు,తాగునీటి కోసం,ఓ హెచ్ఆర్ యస్ ట్యాంకు మరియు గుమ్మేపల్లి,ఏకులనాగేపల్లి గ్రామాలలో స్మశాన వాటిక లకు సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు నిధులు కేటాయించాలని కోరారు. కల్లుమడి నుండి గుమ్మేపల్లి,పాపనేపాళ్యం క్రాస్ వరకు వున్న రహదారి రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు తొలగించాలని కోరారు. కల్వర్టులు పూర్తి గా దెబ్బతిన్నాయని వాటిని కొత్తగా నిర్మించాలని కోరారు. గుమ్మేపల్లి గ్రామంలోని బయన్న స్వామి దేవాలయానికి సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ,ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ లకు విన్నవించినట్లు తెలియజేశారు.




## ధర్మవరంలో 'రంగప్రవేశం' కార్యక్రమం

### -మానస డాన్స్ అండ్ కల్చరల్ అకాడమీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని సాంస్కృతిక మండలి వేదిక నందు మానస డ్యాన్స్ అండ్ కల్చరల్ సంఘం వారి మొట్ట మొదటి సారిగా భారతీయ నృత్య సంస్థాన్ తిరుపతి వారి సౌజన్యంతో "రంగ ప్రవేశం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ పెద్ది రెడ్డి ( ప్రిన్సిపల్ సత్య కృప కాలేజ్ ) శైలజ శ్రీనివాస్, హవీష చౌదరి, పల్లవి వీరితో పాటుగా నటరాజ కృష్ణమూర్తి అలాగే గురువు డాక్టర్ ఆర్ మానస కూడా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మొత్తం 8 మంది చిన్నారులు నృత్యం చేయడం జరిగింది. నృత్య ప్రదర్శన తర్వాత విచ్చేసిన అతిథులు అందరినీ కూడా గౌరవంగా సన్మానించారు. అనంతరం అతిథులు అందరి చేతుల మీదుగా గురువు డాక్టర్ మానస ని సత్కరించి వారిని అభినందించారు. అనంతరం చిన్నారులు అందరికీ కూడా "కడప యోగి వేమన యూనివర్సిటీ వారి అరంగేట్రం సర్టిఫికెట్" ఇవ్వడం జరిగినది. శిష్య బృందం వైష్ణవి, తను శ్రీ, కీర్తి శ్రీ, సాహిత్య శేఖర్, మాన్విక, మధు హాసిని, మోక్ష ప్రియ, యశస్విని తదితరులు నృత్య ప్రదర్శన చేయడం జరిగినది.

## డిఈఓకు వైయస్సార్ టిఏ

## క్యాలెండర్ డైరీ బహుకరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వైయస్సార్ టి ఏ అనంతపురం జిల్లా శాఖ పక్షాన అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబుకు సోమవారం 2025 క్యాలెండర్, డైరీ ని బహుకరించారు. రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, రాష్ట్ర నాయకులు గోవింద్ రెడ్డి, వెంకటరమణప్ప, రాధాకృ ష్ణారెడ్డి జిల్లా నాయకులు కృష్ణానా యక్ గోపాల్ రవీంద్ర రెడ్డి తదితరు లు డీఈవో ప్రసాద్ బాబుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ సమక్షంలో ఘనంగా శ్రీధర్ నాయుడు జన్మదిన వేడుకలు





**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండల తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, పరిటాల కుటుంబానికి సన్నిహితుడు తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు సోమవారం తన జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కేకును కట్ చేసి శ్రీధర్ నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే శ్రీరామ్ కూడా జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, టిడిపి నాయకుడు డాక్టర్ రామ్మోహన్ చౌదరి, కుంటిమద్ది తెలుగు యువత అధ్యక్షుడు బ్రహ్మ, తదితరులు పాల్గొని ఆయన జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ పరిటాల సునీతమ్మకు పరిటాల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ శ్రీధర్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్న ప్రభుత్వంలో

# ఆరోగ్యశ్రీ ఆరోగ్యంగా తయారైతే..

### కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ అధ్వానంగా తయారైంది

### వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ టిఎన్ దీపిక



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేదల ఆరోగ్యం కోసం మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీ ఎంతోమంది బడుగు బలహీన వర్గాల కు మేలు చేసిందని ఎంతోమంది పేదల ప్రాణాలను నిలిపిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షల నుండి 25 లక్షల వరకు వైద్య ఖర్చులకు ఆరోగ్యశ్రీ పెంచారని అన్నారు. ఎంతోమంది పేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొంది దీర్ఘాయుష్మయ్యారని పేర్కొన్నారు. అలాంటి ఆరోగ్య శ్రీ ,పథకాన్ని కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకొని అభయ కార్డ్ ప్రవేశపెట్టి పేదలకు 5 లక్షల వరకు వైద్య ఖర్చులు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. అలాంటి పథకాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నేడు ఆరోగ్య శ్రీ పథకాన్ని నీరు కారుస్తూ ప్రైవేటు భీమా కంపెనీలకు మేలు జరిగే విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని నీరుగారిస్తున్నారని కూటమి ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ అధ్వానంగా తయారయిందని వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు.



## జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి

# అనంత సంతాపం

**అనంతపురము, క్రైం, మేజర్ న్యూస్ :** ప్రముఖ జర్నలిస్టు దేవప్రసాద్ మృతికి వైఎస్ఆర్సిపి అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం రాత్రి అనంతపురం ప్రెస్ క్లబ్ లో ప్రసాద్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. 30 సంవత్సరాలుగా జర్నలిజంలో ప్రసాద్ తనదైన ముద్ర వేసుకున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సిటీ కేబుల్ లో తన జర్నలిజం ప్రస్తానాన్ని ప్రారంభించి అనేక మీడియా సంస్థల్లో పనిచేశారని గుర్తు చేసుకున్నారు. జెమినీ టీవీలో పనిచేసిన తర్వాత తన పేరు ముందు జెమిని ప్రసాద్ గా పేరు గడిచారని తెలిపారు. అనారోగ్యంతో ప్రసాద్ మృతి చెందడం బాధాకరమని అన్నారు. అనంతతో పాటు నగర మేయర్ మహమ్మద్ వసీం, వైఎస్ఆర్సిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ నివాళులర్పించారు.



# ప్రసాద్ మృతి తీరని లోటు

**అనంతపురము, క్రైం, మేజర్ న్యూస్ :** సీనియర్ పాత్రికేయులు నందినేని దేవప్రసాద్ మృతి పట్ల డీసీసీ అధ్యక్షులు రాకెట్ల మధుసూదన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ అని కొనియాడారు.. తొలినాళ్లలో తెలుగు విద్యార్థి, తెలుగు యువత నాయకునిగా ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో ఎస్కేయూనివర్శిటీ మాజీ కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేసేన్ ఎం సూర్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు కాంతి జాన్ వెస్లీ తదితరులున్నారు.